రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు పలువురు బతుకమ్మ సంబరాలను ఆట పాటలతో ఘనంగ జరుపుకున్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా పంచాయతీరాజ్, ఉద్యానవన, తూనికలు కొలతలు, కార్మిక శాఖలతో మేడ్చల్ జిల్లా హౌజ్ కీపింగ్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని, ఇదీ కేవలం పూలపండగ మాత్రమే కాదని, మహిళల సాధికరాతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని పలువురు అన్నారు. బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని అన్నారు. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్పురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహ భరితంగ కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఝాన్సీరాణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక, కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎమ్మెల్యే పూజలు



**ఆమనగల్లు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణం 15వవార్డులోని పురాతన శివాలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిసందర్శించారు. దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు చెరుకు శివకుమార్, చెరుకు అక్షయ్‌కుమార్‌లు ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి హారతి ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈమేరకు ఆలయంలో జరుగుతున్న అభివృద్ది పనులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. దాతల సహాయంతో అభివృద్ది కార్యక్రమాలు చేపడుతున్న పూజారి శివకుమార్ ఎమ్మెల్యేకు తెలిపారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట కమిషనర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం కేశవులు, తెల్గమళ్ళ జగన్, వస్పుల మానయ్య, కృష్ణానాయక్, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం, కండె సాయి, గుండ్రాతి కుమార్‌గౌడ్, డి. మహేశ్ ఉన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే మున్సిపాలిటి కార్యాలయంను సందర్శించారు.

# ఎక్సైజ్‌లో మామూళ్ల కిక్కు!

### మామూళ్లు పది కోట్ల పైమాటే !!
### ప్రతి దుకాణానికి రూ.75 వేల ముడుపులు
### ప్రభుత్వమేదైనా ఎక్సైజ్, పోలీసుశాఖలకు కాసుల పంట



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మద్యంపై ఖజానాకు భారీ ఆదాయం వస్తుందనేది ఎంత వాస్తవమో.. అధికారులకూ కాసుల పంట పండుతుందనేది అంతే నిజం. ప్రతినెలా మామూళ్ల మత్తులో అధికారులు తూలుతున్నారని తెలుస్తున్నది. ప్రభుత్వాలు మారినా అధికారులు బదిలీ అయినా వారికి చేరాల్సిన కాసుల మూటలకు మాత్రం ఎలాంటి ఆటంకాలు ఉండటం లేదని చెబుతున్నారు. రెండేళ్ల కాలపరిమితిలో ఒక్క వికారాబాద్ జిల్లాలో ఉన్న మద్యం షాపుల ద్వారానే ఎక్సైజ్, పోలీసుశాఖలకు చెందిన పలువురు అధికారులకు రూ.10 కోట్ల వరకు మామూళ్లు అందుతున్నట్లు దుకాణదారుల నుంచి సమాచారం. ఇంత భారీ మొత్తంలో ఠంఛనుగా మామూళ్లు అందుకున్నట్లు చెబుతున్నారు. తమకు వచ్చే ఆదాయం కన్నా మామూళ్లే అధికంగా ఇచ్చామని పలువురు మద్యం దుకాణదారులు వాపోతున్నారు. పలువురు మద్యం దుకాణదారులు అధికారులకు ఇచ్చిన మామూళ్లను డైరీలలో రాసుకోవడమే కాకుండా కొంతమందికి ఫోన్‌పే ద్వారా కూడా చెల్లించడం గమనార్హం. మద్యం టెండర్లు వచ్చినప్పటి నుంచి ఒక్కో దుకాణదారుడు ఎలా లంచాలు ఇస్తారో ఒక్కసారి చూద్దామా.. టెండర్ ద్వారా దుకాణం పొందిన మద్యం వ్యాపారి ముందుగా స్టాక్ కొనుగోలు చేసే డిపో మేనేజరుకు రూ.30 వేల మామూళ్లు ఇవ్వాలనిచెబుతున్నారు. ప్రతినెలా డిపోమేనేజరుకు రూ.1,500వేల చొప్పున లంచం ఇచ్చుకోవాల్సిందేనట. అక్కడ డిపో మేనేజరుగా సీఐ స్థాయి అధికారి పని చేస్తుంటారు. అనంతరం జిల్లా స్థాయి ఉన్నతాధికారి రూ.లక్షన్నర గుడ్ విల్ డిమాండ్ చేస్తుంటారు. అయితే, వ్యాపారులు బేరసారాలాడి లక్ష నుంచి లక్షా 30వేల రూపాయలకు సెటిల్‌మెంట్ అవుతుంది. సదరు అధికారి ప్రతినెలా రూ.5 వేల మామూళ్లు కూడా ఇచ్చుకోవాల్సిందేనట. ఆ కిందిస్థాయి అధికారికి రూ.50 వేల గుడ్‌విల్, నెలనెలా 3 వేల రూపాయల లంచాలు, అనంతరం మద్యం దుకాణం ఉంటే అధికారికి రూ.80 వేల నుంచి లక్ష వరకు గుడ్‌విల్, ప్రతినెలా రూ.30 వేల లంచాలు అందజేస్తామని చెబుతున్నారు. అందులో కిందిస్థాయి అధికారులకూ వాటా ఉంటుంది. వీరు కాకుండా తరచూ రైడ్స్‌కు రెండు విభాగాల అధికారులకు నెలకు రూ.3 వేలు, జిల్లా ప్రత్యేక పార్టీ అధికారులకు రూ.6 వేల చొప్పున ప్రతీ ఆరు నెలలకు ఒకసారి సమర్పించుకోవాలి. ఇక పోలీసుశాఖకు కూడా ప్రతినెలా రూ.20 వేల వరకు ఒక్కో దుకాణదారుడు లంచాలు ఇస్తామని తెలిపారు. ఒక్కో దుకాణదారుడు రెండేళ్లకు రూ.17.76 లక్షల వరకు లంచాల రూపంలో అధికారులకు సమర్పించుకుంటున్నాడు. అంటే జిల్లాలో ఉన్న 54 మద్యం దుకాణాల ద్వారా రెండేళ్లకు రూ.10 కోట్ల వరకు లంచాల రూపంలో అధికారులకు ఇవ్వాల్సి వస్తుందని పలువురు వ్యాపారులు వాపోతున్నారు. ప్రభుత్వం ఏదైనా అధికారులకు మాత్రం కాసుల పంట పండుతుందని అంటున్నారు. అధికారి బదిలీపై వెళ్లిపోయినా ఆయన స్థానంలో వచ్చే వారికి నెలనెలా మామూళ్లు అందించాలట. లేకుంటే ఏదైనా కొర్రీలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి చాలామంది పాత మద్యం వ్యాపారులు టెండర్లకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఆయా శాఖలకు అందజేసిన మామూళ్ల చిట్టాను సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పించాలని యోచిస్తున్నారు. కొత్త టెండర్ల ప్రక్రియ నాటికల్లా సీఎం వద్దకు వెళ్లాలని జిల్లాకు చెందిన పలువురు మద్యం వ్యాపారులు మీడియాకు చెప్పారు. పలువురు అధికారులకు ఫోన్‌పే చేసిన వివరాలను అందజేశారు.

## జన హృదయ నేత పట్నం మహేందర్‌రెడ్డి

### తాండూరులో ఘనంగా జన్మదిన వేడుకలు
### జిల్లా ఆసుపత్రిలో రక్తదానం, అల్పాహారం పంపిణీ



మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న యువ నాయకులు

**తాండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త** : జన హృదయ నేత పట్నం మహేందర్‌రెడ్డి అని పలువురు నేతలు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం తాండూరులో ఘనంగా నిర్వహించారు. యువ నాయకులు బిర్కడ్ రఘు ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం, పండ్లను పంపిణీ చేశారు. అదేవిదంగా ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రంలో యువనాయకులు రక్తదానం చేశారు. అనంతరం నేతలు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నేతలు, అభిమానులు, యువనాయకులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. జన హృదయ నేత పట్నం మహేందర్‌రెడ్డి అని పలువురు నేతలు కొనియాడారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, పరిమళ, యువనాయకులు రఘు, పునిత్, శివానంద్ ఉన్నారు.

## ఎరువుల కోసం గంటల కొద్దీ ఎదురు చూపులు



యురియా కోసం లైన్‌లో వేచిచూస్తున్న రైతులు

**కొందుర్గు, సెప్టెంబరు ,22 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ఆగ్రోరైతుసేవ కేంద్రానికి యూరియ బస్తాలకు వచ్చిన విషయం తెలుసుకున్న అన్నదాతలు మంగళవారం ఉదయమే అక్కడి చేరుకుని బస్తాల కోసం లైన్‌లో నిలబడ్డారు. వ్యవసాయ అధికారి సురేష్‌రెడ్డి తన సిబ్బందితో ఎరువుల బస్తాలను కొక్కో రైతులకు రెండు చోప్పున పంపిణి చేశారు. పోలీసులు ఎలాంటి అవతవకలు జరగకుండ పర్యవేక్షించారు. గతవారం జారి చేసిన కూపన్లు ఉన్నా రైతులకు సంచులు లబించగా, మంరికొంతమంది కూపన్లు గల రైతులు మిగిలిపోయారు. కూపన్లు లేని రైతులు తమ పంటలకు ఇంతవరకు యూరియా వేయలేదని వాకు యురియా కావాలని వ్యవయసా అధికారి సురేష్‌రెడ్డిని విన్నవించుకున్నారు. సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి బుధవారం సరఫర చేస్తామని తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాల అభివృద్ధి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం



నరసప్ప గూడలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే.

**నందిగామ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త** : ఇందిరమ్మ రాజ్యంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, గత పదేళ్ల కాలంలో చేయలేని అభివృద్ధి పనులను రెండేళ్ల కాలంలో చేశామని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. మంగళవారం నందిగామ మండలం అంతిరెడ్డిగూడ, నర్సప్పగూడ గ్రామంలో టిజిఐసి, హెచ్ఎండిఏ నిధులు రూ.2 కోట్లుతో సిమెంట్‌రోడ్లు, అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అంతిరెడ్డి గూడ గ్రామపంచాయతీ పృథ్వి కాలనీలో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. నర్సప్పగూడలో సిమెంట్ రోడ్డు, అంగన్వాడి భవన నిర్మాణం, నర్సప్పగూడ నుండి చేగూరు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పల్లెలను పట్టణాలకు దీటుగా ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు.

త్వరలోనే అంతిరెడ్డి గూడ నుండి నర్సప్పగూడ మీదుగా చేగూరుకు డబుల్ బీటీరోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, తిరుపతి రెడ్డి, ముబారక్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, హరినాథ్ రెడ్డి ,ఏఎంసి డైరెక్టర్ లు నర్సింలు, మల్లేష్, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, మాజీ ఎంపిటిసి లు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్, చంద్రపాల్ రెడ్డి, జె సుదర్శన్ గౌడ్, జిల్లెల్ల బాల్ రెడ్డి ,తులసి రామ్, పాత్లవత్ శ్రీను, నీరటి రవీందర్, గుండాల వేణుగోపాల్, చించేటి కృష్ణ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, సుక్య నాయక్, జి రాజు,విగ్నేష్ రెడ్డి, బి కృష్ణ యాదవ్, చిందం నరసింహులు, ఎంగిరాల యాదగిరి,పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో నల్లబెల్లం స్వాధీనం

### 2250కేజిల నల్లబెల్లం, 50కెజిల పట్టిక పట్టివేత
### ముగ్గురిపై కేసులు, రిమాండ్‌కు తరలింపు



పట్టుబడిన నిందితులను ప్రదర్శిస్తున్న ఎక్సజ్ సిఐ బద్యనాథ్ చౌహాన్

**ఆమనగల్లు, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** ఆమనగల్లు ఎక్సజ్ అధికారులు మంగళవారం తెల్లవారుజామున రెండు వాహనాలలో భారీ మొత్తంలో అక్రమంగా తరలిస్తున్ననల్లబెల్లం,పట్టికను పట్టుకున్నారు. అక్రమంగాతరలిస్తున్నఇద్దరు నిందితులను పట్టుకుని రవాణా చేస్తున్న నల్లబెల్లం,పట్టిక, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన విషయాలను ఆమనగల్లు ఎక్సజ్ సిఐ బైద్యనాథ్‌చౌహాన్ స్థానిక విలేకరులకు వెళ్ళడించారు. దసరా పండగ పురష్కరించుకుని సారా తయారి కొరకు వాడే ముడి సరుకులు నల్లబెల్లం, పట్టిక రవాణ జరుగుతున్న విషయం తెలుసుకుని మంగళవారం ఉదయం కడ్తాల టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించామని తెలిపారు. తనిఖీలో భాగంగా టిజీ 07యు 2571 నెంబర్‌గల వాహనంలో 30 కేజీల చొప్పున 65బ్యాగులలో 1950 కేజీల నల్లబెల్లం, 40 కేజిల పట్టిక లభించిందన్నారు. అలాగే తనిఖీలు కొనసాగించగా మరికొద్ది సేపటికి ఏపి 28వై 6303 ఆటోలో 30కేజీల చొప్పున 10బ్యాగులలో 300కెజిల నల్లబెల్లం పౌడర్, 10కెజిల పట్టిక పట్టుకున్నట్లు సిఐ బైద్యనాథ్‌చౌహాన్ తెలిపారు. మొత్తంగా 2250 కెజిల నల్లబెల్లం, 50కెజిల పట్టిక పట్టుబడినట్లు ఆయన వివరించారు. కాగా పట్టుబడిన ముడి సరుకుతోపాటు రెండు వాహనాలు, మూడు ఫోన్లు, స్వాధీనం చేసుకుని అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు నిందితులు పి. మహర్షి, కాశీం, ఎల్లస్వామిలపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వెళ్ళడించారు.దాడులలో ఎక్సజ్ ఎస్సై అరున్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌నాయక్, ఈసీలు లోక్య, బాబు, ఉపేందర్, ఆమని తదితరులు ఉన్నట్లు సిఐ బైద్యనాథ్‌చౌహాన్ వెళ్ళడించారు.

**సారా తయారు చేస్తే కఠిన చర్యలు.....**

దసర పండగ పేరుతో నాటుసారా తయారుకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు ఎక్సజ్ సిఐ బైద్యనాథ్ చౌహాన్ హెచ్చరించారు. నాటుసారాతో పాటు అందుకు వినియోగించే బెల్లం, పట్టిక, గంజాయి ఇతరత్ర నిషేధిత పదార్థాలను రవాణా చేసిన ఉపేక్షించేది లేదన్నారు. నాటుసారా తయారిని అరికట్టేందుకు ఎక్సజ్‌శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు కొనసాగిస్తున్నట్లు సిఐ వెళ్ళడించారు. బహిరంగ ప్రదేశాలలో మధ్యపానం నిషేధమని, విందులు, కార్యాలులో మద్యం వినియోగానికి ఎక్సజ్‌శాఖ అనుమతి తప్పనిసరని, చట్టాన్ని ఉల్లఘించేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి

**తాండూరు, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తాండూరుఎమ్మెల్యేబుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాదపడుతూ వివిద ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరునియోజకవర్గంలోని బషీరాబాద్, యాలాల,తాండూరు, పెద్దెముల్, కోట్‌పల్లి మండలాలతోపాటు తాండూరు పట్టణానికిచెందిన 157మంది లబ్దిదారులకు సుమారు రూ.60లక్షల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ గాయత్రిదేవి అవతారంలో దుర్గామాత



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీవాసవి కన్యకపరమేశ్వరి ఆలయంలో మంగళవారం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలురెండవరోజు అంగరంగ వైభవంగా సాగాయి. రెండవరోజుఅమ్మవారు శ్రీగాయత్రిదేవి అవతారంలో భక్తులక దర్శనమిచ్చింది. శర్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై శ్రీగాయత్రిదేవి అమ్మవారికి పూజలు చేశారు. అలాగే ఆలయంలోని మూలవిరాట్ అమ్మవారు శ్రీవాసవిమాతను ప్రత్యేక పూజలుచేశారు. ఆలయఅభివృద్ది కమిటి అధ్యక్షుడు వీరబొమ్మరాం మోహన్‌గుప్తవేడుకలను పర్యవేక్షించారు. శ్రీకన్యకపరమేశ్వరి దేవాలయంహోమాలు, ప్రత్యేక పూజలతో విరజిల్లింది. కాగాఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు కావలసిన వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అభివృద్ది కమిటి ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, ఆకుదొర శ్రీను, అర్థం లక్ష్మయ్య, పాండయ్య, కండె లింగయ్య, మంచుకొండ చంద్రశేఖర్, మంచుకొండ విష్ణువర్దన్, బికుమాండ్ల యాదయ్యగుప్త, మెండెం చంద్రశేఖర్‌గుప్త, కండె సుమన్, తేజ, నాగరాజు, విడియాల ఆనంద్, నర్సింహ్మా, శ్యాంసుందర్, శేఖర్‌గుప్త ఉన్నారు.



## ఊర్లకు వెళ్తున్న వారు జాగ్రత్తలు పాటించాలి

### జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గురువయ్య

**శామీర్‌పేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త** :దసరా సెలవుల్లో ఊర్లకు వెళుతున్న ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జీనోమ్‌వ్యాలీ పోలీస్‌ఇన్స్‌పెక్టర్ గురువయ్య సూచించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి జోనోమ్‌వ్యాలీ పోలీస్‌ఇన్స్‌పెక్టర్ గురువయ్య మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగ సెలవులతో ఊర్లకు వెళుతున్నట్లు వారు దొంగతనాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయటానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ముందుకు రావాలన్నారు. రాత్రి వేళలల్లో అనుమానంగ కాలనీల్లో సంచరించే వారి గురించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలని, పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

ఇరుగుపోరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టాలని చెప్పి వెళ్లటం మంచిదని అన్నారు. పక్కింటి వారి ద్వారా ఇంటింకి సంబంధించిన సమాచారం ఎప్పటికపుడు తెలుసుకోవటం మంచిదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లినపుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలని వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగ ఉండవద్దని ఆయన స్పష్టం చేశారు. ఊరు వెళ్లెటపుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటం మంచిదన్నారు. వాటిని బ్యాంకు లాకర్‌లో పెట్టుకోవాలని సిఐ గురువయ్య సూచించారు. బీరువా తాళం వేసిన తరువాత ఇంట్లో ఉంచరాదని, ఇంటి డోర్‌కు తాళం కనపడకుండ కర్టన్ వేయాలని అన్నారు. ఊరికి వెళ్లే వారు ఇంట్లో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు. ఇంటి డోర్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవటం మంచిదన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని సిఐ జి.గురువయ్య ప్రజలకు సూచించారు. పోలీసుల సూచనలను పాటించి దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలని సిఐ సూచించారు.

## ప్రమాదానికి గురైన లక్ష్మారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**తలకొండపల్లి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త** : తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన తడిసిన లక్ష్మారెడ్డి ప్రమాదానికి గురి కావడంతో మంగళవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులో చికిత్స పొందుతున్న లక్ష్మారెడ్డిని పరామర్శించారు. చౌదర్పల్లి గ్రామానికి చెందిన తడిసిన లక్ష్మారెడ్డి తన వ్యవసాయ పొలంలో పశువులకు మేత కోసే యంత్రంలో ప్రమాదవశాత్తు అతని చేయి మిషన్లో పడి పూర్తిగా కట్టు కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని యెన్నం ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లక్ష్మారెడ్డి ని పరమశించారు . ఈ సందర్భంగా ఈసందర్భంగా ఎమ్మెల్యేనారాయణరెడ్డిడాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.లో నాయకులు భూపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డిఉన్నారు



లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## ఉన్నత చదువులతోనే వ్యవస్థలో మార్పు సాధ్యం

### - ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

- నాయి బ్రహ్మణ ఆధ్వర్యంలో పసుపుల శ్రీనివాస్ సరితల ఆత్మీయ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం




పదవీ విరమణ పొంది శ్రీనివాస్ సరితలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబరు 23, (ప్రభాత వార్త) :** సమాజ మార్పు మంచి చదువుతోనే సాధ్యమవుతుందని, పుట్టుకతోనే ఎవరు గొప్పవారు కారని, మంచి వ్యక్తిత్వం, నడవడికతోనే అది సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌కు చెందిన పసుపుల శ్రీనివాస్ సరితల పదవీ విరమణ సందర్భంగా నాయి బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో వారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై వారిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎమ్మెల్యేను సహితం నాయి బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... నాయి బ్రహ్మణ కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ ఎందరో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు.

కష్టపడితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని, సమాజంలో ఓ గౌరవం ఏర్పాడుతుందని అన్నారు. అదేవిధంగా నాయి బ్రహ్మణ సంఘం ఉన్నతికై తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన సంఘం పెద్దలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ... నాయి బ్రహ్మణ సంఘం ఉన్నతికై అందరం ఐక్యమత్యంగా కలిసికట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి నాయి బ్రహ్మణ కుటుంబం ఉన్నతమైన శిఖరాలకు చేరుకునేలా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సారంగాపాని, నాయి బ్రహ్మణ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, నాయి బహ్మణ ఉద్యోగ సంఘంఅధ్యక్షుడు వెంకటముని, సలహాదారు బాల్‌రాజ్, కార్యదర్శి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు దయానందం, ప్రొపెసర్ రమాదేవి, ఓయూవిద్యార్థివిభాగం అధ్యక్షుడు రాజేష్, మహిళ కార్యదర్శి అంజమ్మ, కోశాధికారి నర్సింహులు, కార్యవర్గ సభ్యులు బసప్ప, డిప్యూటీ ఎమ్మార్వో రాకేష్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్‌ఖాన్, కాంగ్రెస్‌పార్టీనేతలు చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం ,రఘు, బాల్‌రాజ్‌గౌడ్, మునావర్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పుష్టికరమైన ఆహారాన్ని అందించాలి

**పిల్లలకు ఆట పాటలతో చదువు నేర్పాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా**

**శామీర్‌పేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

చిన్నారులకు పరిశుభ్రమైన రుచికరమైన పౌష్టికరమైనఆహారాన్ని అందించాలని, ఆటపాట లతో చదువును నేర్పించాలని మేడ్చల్ జిల్లా అదనపుకలెక్టర్‌రాధికగుప్తా సూచించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌లోని అంగన్‌వాడి కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. పోషన్ బీ పడాయి భీ ఒరియేంటేషన్ కార్యక్రమంలో భాగంగ ఆమె సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారంను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆ చిన్నారులతో ముచ్చటిస్తూవారి ఆటపాటలనుచూస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఆ తరువాత వంట సామాగ్రిని, ఆహారవ ధార్థాలను ఆమె పరిశీలించారు. పిల్లలకు సంబంధించి పలు అంశాలపై సంబంధితఅధికారులకు, అంగన్‌వాడి టీచర్లకు జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, అంగన్‌వాడి టీచర్, చిన్నారులు పాల్గొన్నారు.




అలియాబాద్‌లోని అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న తదితరుల దృశ్యం

## అవసరం మేరకు యూరియా అందజేస్తాం

### జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా



రైతుకు వేదికలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా

**షాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** : రైతుల అవసరం మేరకు యూరియా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా వ్యవసాయ అధికారిని ఉష తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలోని షాబాద్ వ్యవసాయ సహకార బ్యాంకును మంగళవారం సందర్శించి, మాచనపల్లిలోని రైతు వేదికలో రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక వర్షాలతో పంటలకు తెగులు వచ్చే ప్రమాదం ఉందని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా సహాయ సంచాలకులు సురేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి కృష్ణ మోహన్, ఏఈఓ లు కిరణ్మయి, రాజేశ్వరి. రైతులు మల్లయ్య, మల్లేష్, రామస్వామి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**షాబాద్,సెప్టెంబరు23, ప్రభాతవార్త**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని ముద్దెంగూడ, కేశవగూడ, షాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్ నగర్, బొబ్బిలిగామ తదితర గ్రామాల్లో మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి మంటపాలు విద్యుత్ కాంతులతో అలంకరించారు. రెండవ రోజు శ్రీ గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాదం చేశారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి ఉషా

**షాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** రైతులందరికి యూరియాను అందజేస్తామని జిల్లా వ్యవసాయాధికారి ఉష అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచన్పల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం షాబాద్ సహకార బ్యాంకు గోదాంను పీఏసీఎస్ ఛైర్మన్ చల్లా శేఖరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులందరికి యూరియా అందజేస్తామని అన్నారు. బుధవారం షాబాద్, నాగర్ గూడ, సర్దార్ నగర్ గ్రామాల్లో యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షలు వాటి పరిస్థితులను బట్టి రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలపై వ్యవసాయాధికారుల సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు, మండల వ్యవసాయాధికారి కృష్ణమోహన్, ఏఈవోలు కిరణ్మయి, రాజేశ్వరీ, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదు

### ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**: మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తాండూరులోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో (స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్) మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని వైద్య శిభిరాన్ని సందర్శించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. మెగా ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, వైద్యులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## 24 నుండి యూజి కోర్సులలో ప్రవేశాలకు కౌన్సిలింగ

**అత్తాపూర్ సెప్టెంబరు23 ,ప్రభాతవార్త :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం ఈనెల 24 నుంచి 27 వరకు ప్రత్యేక కోటా సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ఈ ప్రత్యేకకోట కౌన్సిలింగ్ జరగనుందని ఆయన వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌సందర్శించవచ్చని డాక్టర్ విద్యాసాగర్ సూచించారు.

## డిసిఎంలో మంటలు ..తప్పిన ప్రమాదం

**అత్తాపూర్ సెప్టెంబరు23 ,ప్రభాతవార్త :**

మైలర్ దేవ్ పల్లీ పోలీస్ స్టేషన్ పరిధిలో పెను ప్రమాదం తప్పింది .ఓల్డ్ టైర్స్ స్క్రాప్ లోడుతో నిండి ఉన్న డిసిఎంలో అకస్మాత్తుగా మంటలు చేలరేగాయి.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అర్పి పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. తెల్లవారు జామునఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 25న బిఆర్ఎస్ రౌండ్ టేబుల్ సమావేశం



కెటిఆర్‌కు పత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు,సెప్టెంబరు23, ప్రభాతవార్త:** ట్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న చిన్న,సన్న కారు రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు కల్వకుర్తి మాజీ శాసనసభ్యుడు గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. సెప్టెంబర్ 25 మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమావేశం ఉంటుందన్నారు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన భూములు కోల్పోతున్న రైతులతో జరిగే సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరిష్‌రావులు సమావేశమై రైతుల తరపున పోరాటానికి కార్యచరణ రూపొందిస్తారని చెప్పారు. మంగళవారం జైపాల్‌యాదవ్ తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌తో కలిసి ఈవిషయంపై చర్చించారు. ఈసంధర్భంగా నాలుగు మండలాలో భూములు కోల్పోతున్న రైతుల వివరాలు, కోల్పోతున్న ఎకరాల భూమి వివరాలను జైపాల్‌యాదవ్‌తో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు మాజీ మంత్రి కెటిఆర్‌కు అందజేశారు. రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించిన తరువాత మాజీ ఎమ్మెల్యే పత్రిక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చడం కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. గతంలో నిర్ణయించిన అలైన్‌మెంట్ కాకుండా భూస్వాములను కాపాడేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్ర పూరితంతో అలైన్‌మెంట్ మార్చి చిన్న,సన్న కారు రైతులకు నష్టం వాటిల్లే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు పన్నాగం పన్నిందన్నారు. పాత అలైన్‌మెంట్ అమలు చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ బాధిత రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్25న బాధిత రైతులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు ఉంటుందని, భూములు కోల్పోతున్న ప్రతిరైతుల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఆమనగల్లు మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

## దసరా ఏర్పాట్లపై సమీక్ష



**ఆమనగల్లు, సెప్టెంబరు23, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో దసర పండుగ పురష్కరించుకుని ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమం పగడ్బంధీగా ప్రజల మనోభావాలకనుగుణంగా అమలు చేయాలని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి కమిషనర్ శంకర్‌నాయక్‌కు సూచించారు. పండగ సంధర్భంగా జరిగే సామూహిక కార్యక్రమాలలో ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడకుండా అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా రావణ దహనం, వీధి లైటింగ్ వంటి వాటిని లోటు లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి ఆమనగల్లు మున్సిపాలిటిని సందర్శించారు. కమిషనర్‌తో పలు అంశాలపై చర్చించారు. సిసి రోడ్ల శంఖుస్థాపన, దసరా వేడుకల ఏర్పాట్ల గురించి చర్చించారు. దసరా వేడుకల నిర్వహణపై ఈనెల25న ప్రత్యేకంగా తిరిగి ప్రత్యేకంగా సమావేశమవుదామని తెలిపారు. అనంతరం మాడ్గుల రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించే రావణ దహన కార్యక్రమం స్థలాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి స్థానిక అధికార పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడ నిర్వహించే కార్యక్రమాల గురించి తెలుసుకుని పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు ఉన్నారు.గుర్రం కేశవులు, తెల్గమళ్ళ జగన్, వస్పుల మానయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కృష్ణానాయక్, అప్పం శ్రీను, అవ్వారి శివలింగం,యూత్ కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, కండె సాయి, మెకానిక్‌బాబా, గుండ్రాతి కుమార్‌గౌడ్, డి. మహేశ్, అలీమ్, నాజర్, ఖాదర్‌ఖాద్రి, పర్వతాలు, పూసలి పర్వతాలు తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి




**పరిగి టౌన్ సెప్టెంబరు 23 ప్రభాతవార్త** : నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు అమ్మవారి దగ్గర ఎలాంటి అల్లర్లు జరగకుండా చూసుకోవాలని భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని అలాగే డీజే లు పెట్టరాదని ఉత్సాహ కమిటీ సభ్యులకు సూచించారు ఏమైనా ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు వివిధ గ్రామాల ఉత్సాహ కమిటీ సభ్యులకు పరిగి ఎస్ఐ కృష్ణమోహన్. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## కెబిఆర్ వద్ద పైపులైను నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః**

కేబీఆర్ ఉద్యానవనంలో ఉన్న కుంటల్లో నీటిని తరలించేందుకు పైపులైను నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు. సోమవారం రాత్రి భారీవర్షాల నేపథ్యంలో ఆమె హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌తో కలిసి ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వైపు వెళ్లే మార్గాన్ని పరిశీలించారు. కేబీఆర్ ఉద్యానవనంలో ఉన్న పెద్దచెరువుతోపాటు చిన్నచిన్న కుంటలన్నీ నిండిపోవడం వల్ల ఈ నీరంతా రహదారులపైకి చేరుతుందన్నారు. ఈ క్రమంలోనే నీరంతా రోడ్లపై నిలిచి ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నట్లు గుర్తించామన్నారు. వరదను రోడ్డు దాటించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముున్ముందు ఈ సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# గుంతలమయంగా గోపాల్‌పూర్-నర్సాపూర్ రోడ్డు

**. దారుణంగా దెబ్బతిన్న గోపాల్‌పూర్- నర్సాపూర్ రోడ్డు**
**. పత్తాలేని కాంట్రాక్టర్ !**
**. మొద్దునిద్రలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు !**
**. .పట్టించుకొని స్థానిక నాయకులు !!**
**. అవస్థలు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు !!**



**పెద్దేముల్, సెప్టెంబరు23,ప్రభాతవార్త:**రోడ్ల దారుణంగా దెబ్బతిన్న పట్టించుకునేనాథులేలేకుండా పోయారనిఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యంనరకయాతన పడుతున్న తమగోడు వినే నాయకులే లేకుండా పోయారని వాపొతున్నారు. కాంట్రాక్టర్లు నిరక్షంవహిస్తున్న సంబందిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు మొద్దునిద్ర వీడటంలేదని ఆరోపిస్తున్నారు. సంబందిత శాఖ అధికారులకు కాంట్రాక్టర్ల ద్వారా అందిపుచ్చుకునే ముడుపులపై ఉన్న ద్యాస ప్రజలు పడుతున్న అవస్థలపై లేదని మండిపడుతున్నారు. కాంట్రాక్టర్లకు పనులను దక్కించుకోవడంలో ఉన్న తొందరపాటు పనులు చేయడంలో ఎందుకు లేకుంటుందో అర్థకావడంలేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబందితశాఖ అధికారుల, కాంట్రాక్టర్ల నిరక్షం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని కొందరు అధికార పార్టీ నాయకులు లోలోన మదనపడుతు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అందుక ఉదహరణగా పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్ నుంచి ఇందూరు వరకు బిటి రొడ్డు వేయడానికి 2022 సంవత్సరంలో రూ. 2,25 కోట్లు మంజూరు చేశారు. కొంతమేరకు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ కంకర వేసి వదిలేసారు.

అప్పటి నుంచి ఇప్పటివరకు కాంట్రాక్టర్ ఇటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కంకర వేసిన రొడ్డుపై ఓవర్‌లోడ్ లారీలునడవడం వల్ల రొడ్డు గుంతలమయంగా మారి మరి దారుణంగా తయారైంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రొడ్డు మరింత గుంతలమయంగా ఏర్పడి వాహనాలు దిగబడి అవస్థలు పడుతున్నారు. సుమారుమూడుసంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు రోడ్డు పనులను ప్రారంభించక పోవడంలో మతలబు ఏంటని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. రొడ్డు దారుణంగా దెబ్బతిన్న స్థానిక నాయకులు పట్టించుకోవడంలేదని నర్సాపూర్, రుద్రారం, ఇందూరు గ్రామ ప్రజలు పెదవి విరుస్తున్నారు. పనులలో నిర్లక్షం వహిస్తున్న కాంట్రాక్టర్ పేరును బ్లాక్‌లిస్టులో పెట్టాలని, అందుకు కారకులైన సంబందిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీరాజ్ శాఖ డిఈ నాగభూషణం వివరణ :**

- మూడుసంవత్సరాలుగా రోడ్డు పనులను నిలిపివేసారని, తద్వారా ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని డీఈను వివరణ కోరగా, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయని, వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత రొడ్డు పనులను ప్రారంభిస్తామని అన్నారు.



# గాయత్రీమాతా నమోస్తుతే..


అమ్మవారి పూజలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు

**కొత్తూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** భక్తుల పట్ల కరుణామయైన అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో దర్శనం ఇస్తున్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల మొదటి రోజు ప్రత్యేక అలంకరణలో శ్రీ దుర్గాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాంతీయ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి రోజు అమ్మవారిని భిన్నభిన్నమైన అలంకరణలలో భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని తెలిపారు. మొదటిరోజు. సోమవారం దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. మంగళవారం శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు అని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు పవిత్రంగా, వైభవంగా కొనసాగేందుకు స్థానిక ప్రజల సహకారం అందించాలని యూత్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

**అన్నోజిగూడలో గాయత్రీ దేవాలయంలో...**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ గాయత్రీ దేవాలయంలో మంగళవారం అమ్మవారు భక్తులకు గాయత్రిమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆలయంలో రెండోరోజు నవ చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, సిద్దిరాములు గుప్తా, నర్సింహారావు, ఆలయ అర్చకులు కార్తీక్, కౌశిక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.


అన్నోజిగూడలో గాయత్రిమాత రూపంలో..

## సామూహిక యజ్ఞ కార్యక్రమాలను విజయవంతం చేయాలి
### గరికపాటి నరసింహారావుచే ప్రవచనాలు
### ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అధ్యక్షులు హీరాలాల్

**కొడంగల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** నవంబర్ 16న పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాలులో నిర్వహించనున్న సామూహిక యజ్ఞ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ హీరాలాల్ పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 16వ తేది ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు మళయాళస్వామి ఆశ్రమ పీఠాధిపతులు దయానందగిరి స్వాములచే 109 మంది దంపతులచే వైభవంగా సామూహిక యజ్ఞ కార్యక్రమం,విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేరోజు 10గం టల నుంచి 12గంటల వరకు ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావుచే దివ్య ప్రవచనామృతం ఉంటుందని యన తెలిపారు. మధ్యాహ్నం 1:30 నుంచి మళయాళస్వామి ఆశ్రమ పీఠాధిపతులు దయానందగిరి స్వాములచే ప్రవచనాలు ,ఇతరుల ఉపన్యాసాలు,భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపా రు.సామూహిక యజ్ఞ కార్య క్రమంలో పాల్గొనదలచిన వారు ఆధ్యాత్మిక ధార్మిక సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ హీరాలాల్ సభ్యులు తుకారం దగ్గర తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి గ్రామప్రజలు, భక్తులు,పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు ,ఆధ్యాత్మిక వేత్తలు, వ్యాపావేత్తలు, సత్సంగ సభ్యులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాండు రంగయ్య, చందూలాల్, అవుల రాములు, కే.నా రాయణ, బాకారం మల్లయ్య, బాకారం మొగులయ్య,హాకీం బాల్‌రాజ్, తుకారం, వెంకటప్ప, శ్యాంసుందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సేవా సమితి అధ్యక్షులు

## సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ కృషి చేయాలి
### -అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి అమేర్

**కేశంపేట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** వివిధ రకాల రెవెన్యూ, రేషన్ కార్డుల సమస్యలతో వచ్చిన ప్రజలకు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని షాద్ నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి అమేర్ అన్నారు. కేశంపేట మండల తహసిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి రాజేందరెడ్డిని మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు అమీర్ తెలిపారు.అనంతరం శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య, అజ హర్, రమేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.


నూతన తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎండి

## తహసీల్దార్‌కు ఘన స్వాగతం

**కేశంపేట సెప్టెంబర్ 63 ప్రభాతవార్త :**కేశంపేట మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలను స్వీకరించిన టీ రాజేందర్ రెడ్డిని మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో కేశంపేట మండల బి ఆర్ ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి,కొత్తపేట మాజీ సర్పం చ్ కామ్లెకార్ నవీన్ కుమార్, లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, కొత్తపేట మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, బైర్ ఖాన్ పల్లి సర్పంచ్ కృష్ణ య్య, ఆల్వాల్ మాజీ సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్,ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు బీరప్ప, నరేష్ యాదవ్, రాజేందర్ పాల్గొన్నారు.


తహసీల్దార్‌ని సన్మానిస్తున్న బిఆర్ఎస్

## చౌదర్ పల్లిలో రైతు పొలం బడి
### లింగాకర్షక బుట్టల పంపిణీ

**యాచారం,సెప్టెంబర్23, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని చౌదరపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వ ర్యంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప పర్యవేక్షణలో టమోటోలో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. బసవన్నప్ప మాట్లాడుతూ ట్రైకోదర్మా విరిడి, సుడోమోనాస్ వంటి బయోపెస్టిసైడ్ గురించి, ట్రైకోకార్డ్స్ ఉపయోగం గురిం చి వివరించారు. వెంకట రెడ్డి,ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ పీ ఎస్ఎస్ అనే మొబైల్ యాప్ గురించి వివరించి, పురుగు, తెగుళ్లను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని చూపించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్,పురుగు ఉనికిని గుర్తించి పురుగు ఉధృతి నివారణ కోసం లింగాకర్షక బుట్టల వాడకాన్ని వివరించి, రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రాధ, గ్రామ రైతు లు గ్రామస్తులు తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు.


రైతులు అధికారులు

## మట్టిలో మాణిక్యం శ్రావణి
### -కాకునూరు స్వేరో సర్కిల్‌లో చదివిన విద్యార్థికి ఎంబిబిఎస్ సిట్
### -హర్షం వ్యక్తం చేసిన కోచ్ లింగం స్వేరో

**కేశంపేట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మట్టిలో మాణిక్యం శ్రావణి అని స్వేరో సర్కిల్ కోచ్ లింగం స్వేరో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చదువుపై ఉన్న మక్కువతో ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో ఉన్న ఊరును వదిలిపెట్టి అమ్మమ్మ ఊరైన కాకునూర్ గ్రామానికి వచ్చి అమ్మమ్మ వాళ్ళ దగ్గర ఉంటూ 5వతరగతిలో గురుకుల కోచింగ్ తీసుకొని పరీక్ష రాసి 5వతరగతిలో గురుకుల పాఠశాలలో సీటు సాధించింది, మొదటి విజయం సాధించి అక్కడితో ఆగకుండా బాగా కష్టపడి చదివి ప్రస్తుతం ఎంబిబిఎస్ సిట్ సాధించిన విద్యార్థి శ్రావణి అని కోచ్ లింగం స్వేరో తెలిపారు. శ్రావణి తల్లి ఈర్లపల్లి మహేశ్వరి, యాదయ్యల కూతురు శ్రావణి వీళ్లది మధ్యతరగతి కుటుంబం ఉన్న ఊర్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తారు, శ్రావణి 1నుండి 4వతరగతి వరకు సొంత గ్రామమైన మద్రిపల్లి,కడ్తాల్ మండలంలో చదువుకుంది, అనంతరం 5వతరగతి నుండి 10వతరగతి వరకు ఆమనగల్‌లోని గురుకులలో గౌలుదొడ్డి గురుకుల సీఈఓలో ఇంటర్ మీడియాట్ పూర్తి చేసుకొని నీట్ కోచింగ్ తీసుకొని 2025 నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి, గద్వాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సిట్ సాధించి మరెందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థి శ్రావణి. కాకునూర్‌లో కోచింగ్ తీసుకొని పరీక్ష రాసి సీట్ సాధించిన మట్టిలో మాణిక్యం, మా విద్యార్థిని ఆణిముత్యం అని మాదగ్గర కోచింగ్ తీసుకుని ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రావణి ఎందరికో ఆదర్శమని కోచులు లింగం, ఎల్లయ్య, మల్లేష్, చందులు శ్రావణి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శ్రావణి తల్లిదండ్రులు మాట్లాడుతూ మా కూతురుకు ఈరోజు నీట్ లో ఎంబిబిఎస్ సీటు వచ్చే విధంగా విద్యాబుద్ధులు నేర్పించిన కాకునూర్ స్వేరో సర్కిల్ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

### భద్రతా కంచెలు లేని ట్రాన్స్‌ఫార్మర్‌పై
## గ్రామస్తుల ఆందోళన

**కొత్తూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ప్రాణాంతకంగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్. కొత్తూరు మండలంలోని ఎస్.బి.పల్లి గ్రామంలో ఎస్.సి. కాలనీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానికులకు ముప్పుగా మారింది. ఎటువంటి రక్షణా కంచెలు లేకుండా బహిరంగ ప్రదేశంలో ఉండటం వల్ల గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి చిన్నపిల్లలు ఆటలాడుతూ ఆవైపు వెళ్ళే ప్రమాదం ఉంది. ఎప్పుడైనా ప్రాణాంతక ప్రమాదం సంభవించే అవకాశం ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, గతంలో విద్యుత్ అధికారులకు పలు సార్లు వినతులు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని వారు వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే సురక్షితమైన ప్రదేశానికి తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఏదైనా ప్రమాదం జరిగితే విద్యుత్ శాఖే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.


మొక్కలు నాటుతున్న టెక్నికల్ అసిస్టెంట్, గ్రామస్తులు

## నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలి

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబర్ ,23 (ప్రభాతవార్త):** గ్రామాలలో నాటిన ప్రతి మొక్కను తప్పని సరిగా బ్రతికిం చాలని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలునాటే కార్య క్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాలలోగల నర్సరీలద్వారా గ్రామంలో మొక్కలు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులకు ఉచితంగ మొక్కలు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా, గ్రామస్తులు

## ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం

**యాచారం, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఇందిరా అయ్యవారి గూడెం గ్రామంలో ఉచిత ఆయుర్వేద శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆయుర్వేద దినోత్సవం సెప్టెంబర్ 23 నిర్వహించేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని గతంలో దీపావళి ముందు వచ్చే ధన త్రయోదశి రోజున ఆయుర్వేద దినోత్సవం నిర్వహించేవారు దీనివల్ల ఏటా తేదీల్లో మార్పులు రావడంతో ఆయుర్వేద దినోత్సవానికి పెద్దగా ప్రాధాన్యం దక్కడం లేదని ఒకే తేదీన నిర్ణయించాలని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్ ఓ అంచనాల ప్రకారం ప్రపంచ జనాభాలో దాదాపు 80 శాతం మంది ఏదో ఒక పద్ధతిలో సంప్రదాయ వైద్య విధానాలను పాటిస్తున్నారని అంతర్జాతీయ వ్యాధుల వర్గీకరణ జాబితాలో ఆయుర్వేద వైద్య భాష పదజాలానే డబ్ల్యూహెచ్ఓ చేర్చింది.ధన్వంతరిని వైద్యశాస్త్ర పితామహుడుగా దేవతల వైద్యుడిగా పేర్కొంటారని తెలిపారు.ఆయుర్వేదాన్ని భారతజాతికి అందించిన ఘనత కూడా ఆయనదే, కావున ఆయన జయంతిని ఆయుర్వేద దినోత్సవంగా జరుపుకోవాలని 2016 లో కేంద్ర ప్రభుత్వం తీర్మానించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావంచన ప్రభుత్వం రేవంత్ సర్కారు


ఆమనగల్లులో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేశ్‌గుప్త

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కారు ప్రజావంచన పాలన సాగిస్తున్నారని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్త ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం రేవంత్‌రెడ్డి కక్షసాధింపు చర్యలు తప్ప ప్రజాపాలన చేసిందేమిలేదని ఆయన దుయ్యబట్టారు.ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఉప్పల వెంకటేశ్ పర్యటించారు. వెల్దండ మండలంకు చెందిన విజేశ్‌నాయక్‌పై అధికార పార్టీ ఒత్తిడితో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. అలాగే పట్టణంలోని దళితుడి పులికంటి మైసయ్య ఇందిరమ్మ ఇళ్ళ బిల్లు రూ. లక్షను వెనక్కి చెల్లించాలని ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడాన్ని ఉప్పల వెంకటేశ్ తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్ పదేళ్ళ పాలనలో తెలంగాణ రాష్ట్రం రామరాజ్యం వెలిగిపోయిందన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దూరదృష్టితో అనేక కార్య క్రమాలు నిర్వహించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి రావణ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు రెండేళ్ళుగా కక్ష్య సాధింపు చర్యలు తప్ప సాధించేదేమిలేదన్నారు. రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయివరకు అధికార పార్టీ ఒత్తిడికి పాలన యంత్రాగం లొంగిపోయి చట్ట విరుద్ద చర్యలకు పాల్పడుతుందన్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో రేవంత్‌సర్కారు ఇందిరమ్మ ఇళ్ళ పథకం అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక, సిమెంట్, ఐరన్ ఉచితంగా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని, ఏఒక్క వర్గ ప్రజలు సంతోషంగా లేరని ఉప్పల వెంకటేశ్‌గుప్త ఆరోపించారు. అక్రమ కేసులు, దాడులు తప్ప సాధించిందేమిలేదని ఘాటుగా విమర్శించారు. ఈసంధరంగా పలువురు బాధితులను ఉప్పల వెంకటేశ్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు పత్యానాయక్, నిరంజన్ గౌడ్, వెంకటేశ్, కుమార్, విక్రమ్, శంకర్, గణేశ్, బాలస్వామి, నాగిళ్ళ జగన్, జ్యోతయ్య, సోమ్లు, సతీష్ తదితరులు ఉన్నారు.

# రేడియల్ రోడ్డు వద్దంటూ పరిగిలో రైతుల ర్యాలీ

### తహసీల్దార్‌కు రైతుల వినతి

**పరిగి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డుకు అనుసంధానం చేయటానికి, శంషాబాద్ నుంచి పరిగి రాకంచర్ల వరకు 55కి.మీ మేర రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం యోచిస్తోంది.రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలోని పలు గ్రామాలకు అను సంధానం చేయనుంది.. అయితే రేడియల్ రోడ్డును తాము వ్యతిరేకిస్తున్నామని,ఆర్.ఆర్.ఆర్. రోడ్డు నిర్మాణం చేపట్టొద్దని పరిగి రంగాపూర్ రైతులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు.. పరిగి బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు రైతులు ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రేడియల్ రోడ్డు నిర్మాణం చేపడితే మా పంట పొలాలు నష్టపోతామని, మా జీవనాధారం పంట పొలాలే నని, ప్రభుత్వం వెంటనే రేడియల్ రోడ్డుపై పునరాలోచించాలని రైతులు డిమాండ్ చేశారు. 55 కిలోమీటర్ల రోడ్డుతో రైతులే నష్టపోతున్నారని , రోడ్డు నిర్మాణం చేపట్టి రైతులను కష్టాలపాలు చేయొద్దంటూ రైతులు ర్యాలీగా వెళ్లి పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరీకి వినతి పత్రం అందజేశారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న



# పత్తి కొనుగోళ్ళకు రైతుల ఆధార్ ప్రామాణికం

### రైతులకు ఇబ్బందులు కలుగకుండా పత్తి కొనుగోళ్ళకు ఏర్పాటుచేయాలి
### ..అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశంలో పత్తి కొనుగోలుపై సంబందిత అధికారుల, ట్రేడర్ల సమావేశంలోఆయన మాట్లాడుతూ ముందస్తు చర్యలో భాగంగా సుమారు 2 లక్షల 46 వేల 725 ఎకరాలలో పత్తి సాగు అయిందని, 2 లక్షల 68 వేల 282 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చె అవకాశం ఉందని అన్నారు. 2025-26 సంవత్సర సీజన్‌లో పత్తి కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లుల వద్ద అన్ని ఏర్పాట్లుపూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్ళకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆదార్‌తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఫీడ్ కాని రైతుల లిస్టుకు ఏఈఓ సర్టిపై చేస్తే ఆన్‌లైన్ దృవీకరణ ఇవ్వవలసి ఉంటుందని, నకిలి దృవీకరణ సర్టిపికేట్లు జారీచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం గ్రేడ్ వన్‌కు మద్దతుగా రూ.8110, గ్రేడ్2కు 7710 ప్రతి క్వింటాళుకు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని అన్నారు. ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పనితీరును పరిశీలించుకోవాలని తూనికల కొలతల శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు సంబవించకుండా ఫైర్ శాఖ అధికారులు తగు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీసు, రవాణ అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 14 జిన్నింగ్ మిల్లుల నుంచి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభమవుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు రైతుల కోసం అప్రమత్తంగా ఉండి పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలోఅడిషన్ ఎస్పి రాముకాయక్, అసిస్టెంట్ మేనేజర్ సి సి ఐ ప్రజక్త, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, వ్యవసాయ అధికారి రాజరత్నం, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ఆగమాగం..

### ..ధ్వంసమైన రోడ్డు
### ..కాంట్రాక్టర్ నిర్వాహకం
### ..అధికారుల నిర్లక్ష్యం

**కొడంగల్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గంలో రోడ్ల పనులు మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోతున్నాయి.కాంట్రాక్టర్‌ల నిర్వహకం..అధికారులు నిర్లక్ష్యం కారణంగా రెండు నెలలు తిరుగకముందే రోడ్లు ధ్వంసమవుతున్నాయి.ఇది ఎక్కడో కాదు ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న పరిస్థితికి అద్దం పడుతుంది.మొన్నటికి మొన్న బొంరాస్‌పేట్ మండలంలో రోడ్డు నిర్మాణం చేపట్టి నెలల గడవకముందే వర్షానికి రోడ్డు కొట్టుకుపోయిన విషయం మరువక ముందే ఇటీవలే కొడంగల్ మండలంలోని గుండ్లకుంట హుస్సేన్‌పూర్ రహదారి వర్షానికి ధ్వంసమవడంతో నాసిరకం పనులు చేపడుతున్నారని జనం పెదవి విరుస్తుంది.నాసిరకం రోడ్డు నిర్మాణ పనులపై వివరాల్లోకి వెళితే..రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బొంరాస్‌పేట్ మండలం బాపల్లి నుంచి కొడంగల్ మీదుగా దౌల్తాబాద్ మండలంలోని నందారం వరకు మొత్తం 13కిలోమీటర్ల రహదారిని విస్తరించిన ప్రభుత్వం దీని కోసం రూ.30 కోట్లు కేటాయించి రెండు నెలల కిందట కొడంగల్ పరిధిలోని గుండ్లకుంట నుంచి పెద్దనందిగామ వరకు 8.5కిలోమీటర్ల తారు రోడ్డు పనులు చేపటారు.అయితే మొన్న కురిసిన వర్షానికి గండ్లకుంట నుంచి హుస్సేన్‌పూర్ మధ్య ధ్వంసమైన రహదారి.దీంతో నాసిరకం రోడ్డు నిర్మించారంటూ జనాలు మండిపడుతున్నారు.ఇంతజరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో పలు అనుమానాలకు తావిస్తుంది.ఇప్పటికైనా నాణ్యమైన రోడ్డు నిర్మిం చాలని

ఇటీవలే కురిసిన వర్షాలకు ధ్వంసమైన గుండ్లకుంట హుస్సేన్‌పూర్ తారురోడ్డు

